


# నవభూమి నల్లగొండ

అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### సంవత్సరం క్రితం అంగన్వాడి భవన ప్రారంభోత్సవ

# ఫలకం పెట్టారు




**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సంవత్సరం క్రితం అంగన్వాడి భవన ప్రారంభోత్సవానికి పెట్టిన శిలా ఫలకం పెట్టారు, ప్రారంభించలేదు. భవనం ఎలా నిర్మించారో అలాగే ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎసిడిపి నిధులు రూ.4లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు అప్పటి ఎంపిపి నూకల సరళహనుమంతరెడ్డిల చొరవతో సకల సౌకర్యాలతో భవన నిర్మాణం చేపట్టారు. నవంబర్ 2023కల్లా పూర్తి చేశారు, ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రారంభించ లేదు. ఎన్నికల అనంతరం భవన ప్రారంభానికి నిర్మించిన కాంట్రాక్టర్ శిలా ఫలకం తయారుచేసి జనవరి 24, 2024న ప్రారంభించేందుకు నూతన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ను ఆహ్వానించారు. శిలాఫలకంపై నూతన ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, అప్పటి ఎంపిపిపి నూకల సరళహనుమంతరెడ్డి పేర్లు ఉండటం కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రారంభానికి నోచుకోకుండా 14 నెలలుగా వృథాగా ఉంది. గ్రామంలోని అద్దె భవనంలో అంగన్వాడి -2 కేంద్రం భవనం పెచ్చులు ఊడి పడి పోతున్నాయని నూతన భవనంలోకి కేంద్రాన్ని మార్చాలని సామ శౌరి కోరుతున్నారు. ఈ విషయం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత దృష్టికి తీసుకెళ్లగా భవనం తమ శాఖ నిధులతో నిర్మించింది కాదని, నిర్మించిన శాఖ వారు



తమ శాఖకు అప్పగిస్తే తాము ప్రారంభిస్తారని వివరించారు. ప్రస్తుతంఉన్న అద్దె భవనం పెచ్చులుదుతున్నాయని తెలిసిందనీ మరో భవనంలోకి మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐతే ఇదిలా ఉండగా నిర్మించిన కాంట్రాక్టర్ కు నిర్మాణ వ్యయం ఇంకా చెల్లించలేదని తెలిసింది.

### రైతును రాజుగా చేయటమే

# మా ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఫిబ్రవరి 6 నవభూమి** రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో గజ్జి వెంకన్న తనకున్న ఆరెకరాల పొలంలో ప్రైవేటు విత్తన కంపెనీల నుండి కొనుగోలు చేసిన విత్తనాలు నాటారు. నాటిన 40 రోజులకే ఈనిన వరి పంటను చూసి రైతు తీవ్ర ఆవేదన చెంది వ్యవసాయ అధికారులకు, విత్తన డీలర్ కు, అదేవిధంగా పాత్రికేయులకు సమాచారం అందించడంతో ఈ విషయం కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కు తెలియడంతో కమిషన్ చైర్మన్ కు సమాచారం అందించారు. పూర్తి సమాచారం కొరకు ప్రత్యక్షంగా వరి పొలాలను చైర్మన్, కమిటీ సభ్యులు గురువారం గ్రామానికి విచ్చేసి పరిశీలించారు అదేవిధంగా రైతులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముందే ఈనిన వరి పంట వివరాలను పూర్తిస్థాయిలో సమీక్షించి నివేదికను ప్రభుత్వం కు సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మరికంటి భవాని రెడ్డి భూమి సునీల్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మాజీ జెడ్పిటిసి పిన్నినిన కోటేశ్వరరావు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ , చింతమల్ల రమేష్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, నారాయణ శ్రవణ్ రెడ్డి, రామినేని నవీన్ కుమార్, మేకపోతుల సైదులు, మేకపోతుల కృష్ణయ్య, గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, దాచేపల్లి వినోద్, ఎగ్గడి గణేష్, ఎల్లంల బాలయ్య, మామిడి సైదులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా శివ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఏ డి ఏ రమావత్ రవి, ఏవోలు ప్రీతం, కృష్ణ సందీప్, బానోత్ అనిల్ కుమార్, ఏఈఓ లు మురళి, వంశీ, రాకేష్, శ్రావణి పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

### అంగరంగ వైభవంగా

# శతఘటాభిషేకం



2



# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ మహా పడిపూజ

2

## చిరంజీవి మృతి బాధాకరం

**బల్గూరి చిరంజీవి మృతి బాధాకరం**

**స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**కోదాడ ఫిబ్రవరి 6 నవభూమి** బల్గూరి చిరంజీవి మృతి బాధాకరమని స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు. చిరంజీవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన చిరంజీవి అంత్యక్రియలలో స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిరంజీవి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. అంత్యక్రియలలో పాల్గొని ఇద్దరు నాయకులు చిరంజీవి పాడే మోసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య,సంధ్య,అన్నలు బల్గూరి కాశయ్య,మైసయ్య,దుర్గయ్య పిడమర్తి వెంకటేశ్వర్లు, మాతంగి ప్రభాకర్ రావు,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను, ప్రజా ప్రతినిధులుగా గెలిపించండి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**

**గరిడేపల్లి నవభూమి:** ప్రజల మధ్యన ఉండి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఐ పార్టీ కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రజా ప్రతినిధులు గా గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. ఈరోజు గడేపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా,ప్రజల సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారం కోసం పనిచేసేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఎంపీటీసీలుగా,సర్పంచులుగా గెలిపించు కోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, ఎడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్ రెడ్డి పంగా సైదులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శతఘటాభిషేకం

- ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్
- శతఘటాభిషేకంలో శివునికి జలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- శతఘటాభిషేకంలో పాల్గొన్న మహిళలు
- ఘటాలు ఎత్తుకున్న యువతులు











**భూదాన్‌పోచంపల్లి నవభూమి ఫిబ్రవరి 06** ఆధ్యాత్మికం, భక్తి భావాలతోనే మన సంప్రదాయాలు కొనసాగుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో నీ మార్కండేయ స్వామి దేవాలయ48 బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శతఘటభిషేక కార్యక్రమం టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు ఆలయానికి విచ్చేసి ఊరికి ఈశాన్యంగా ఉన్న పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక జలాలను ఘటాలతో ఎత్తుకొచ్చి మేళతాళ మృగంగా వాయిద్యాల మధ్య నగర పురవీధుల ఉండగా ర్యాలీలో పాల్గొని ఆలయానికి చేరుకొని శివుడికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజాలు లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సీతా సత్యనారాయణ కమిటీ సభ్యులకు వారికి పూర్ణకుంభంతో స్వాగతాన్ని పలికారు. అనంతరం శతకటాభిషేక కార్యక్రమాన్ని పురస్కరించుకొని శివుడికి జలాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిసిసి వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మరి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షులు ముత్యాలు,ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, సహాయ కార్యదర్శులు సీత సుధాకర్, గంజి బాలరాజు, వనం దశరథ, ఆలయ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూర్ యాదగిరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగేందర్, యువజన సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ మహా పడిపూజ

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 6 నవభూమి** పెన్పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చీదేల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర సందర్భంగా బుధవారం గ్రామ పూరవీధుల గుండా స్వాముల ఊరేగింపుగా వెళ్లి దేవాలయం వద్ద ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పరిసర గ్రామ దీక్ష స్వాములు, చీదేల గ్రామ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పోరెడ్డి సీతారాంరెడ్డి, తంగేళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదేశ్వరమ్మ ధర్మయ్య, గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలంచయ్య, గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ చాంద్, వెంకటేష్, బ్రహ్మచారి, గోపి, నాగరాజు, శ్రీను, ప్రభాకర్ రెడ్డి, ఎర్ర గోపయ్య, దేశగాని శ్రీనివాస్, దేవాలయ పూజారి గోపయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడిగా బిక్షం ఏకగ్రీవ ఎన్నిక







**గరిడేపల్లి-నవభూమి** ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గుడుగుంట్ల బిక్షంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రమైనలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన కమిటీని విస్తరించారు. కోశాధికారిగా గణపురం విజయ్ సహాయ కార్యదర్శిగా కుర్ర గోపిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గుడుగుంట్ల బిక్షం మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. జర్నలిస్ట్ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్లేషణాత్మకమైన కథనాలు ప్రజలకు అందించి, సమాజ అభ్యున్నతికి ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీయడంలో మన జర్నలిస్టులు ముందుండాలన్నారు. ఎన్నికకు సహకరించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కుక్కడపు గురవయ్య, తాటికొండ లక్ష్మణ్, కొంపెల్లి కృష్ణారావు చాగంటి వీరయ్య, త్రిపురం లక్ష్మారెడ్డి, మన్నెం రామ్ రెడ్డి, లక్కమల్ల ఉపేందర్, పెండెం సుందరయ్య, అబ్దుల్ రెహమాన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ముంగిట పసుపు కుంకుమలు, కొబ్బరికాయలు

### మూఢనమ్మకాలతో ప్రజలు, వాకర్స్‌లో భయాందోళనలు

### తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయం ముంగిట రోడ్డుపై మూఢ నమ్మకాలున్న వారు పసుపు చల్లి కొబ్బరికాయలు కొట్టి ఉండటం మూఢ నమ్మకాలున్న వారు భయాందోళనకు గురయ్యారు. గేటు ముందు రోడ్డుపై గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వృత్తాకారంలో పసుపు చల్లి సుమారు ఆరు కొబ్బరికాయలు కొట్టారు. దీంతో ఎన్ఎస్పీ క్యాంపు ఆవరణలోనీ ఈ రోడ్డుపై మార్నింగ్ వాక్ చేసే వాళ్ల(వాకర్స్)లో ముఖ్యంగా మహిళలు, పిల్లలు కొంతమంది భయాందోళనకు గురయ్యారు. మూఢ నమ్మకాలతో ఎన్ఎస్పీ క్యాంపులోని రాజీవ్ స్టేడియం పడమర మూల వద్ద ఉన్న త్రిముఖ రాస్తా, ఉత్తరం వైపు ఉన్న చౌరస్తాలో మిరపకాయలు, జీడి గింజలు, పసుపు, కుంకుమలు, కొబ్బరికాయలు పడేసే వారు. మూఢ నమ్మకాలున్న వారు మకాం మార్చారు. సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయ గేటు ముందుకు మార్చారు, వృత్తాకారంలో పసుపు చల్లి ఆరు కొబ్బరికాయలు కొట్టారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా పారిశుధ్య సిబ్బంది కూడ భయపడుతూ భయ పడుతూ ఎత్తి చెత్తా ట్రాక్టర్లో వేసుకుని వెళ్లారు. దీంతో పాదచారులు ఊపిరి పీల్చుకున్నారు.



## రాష్ట్ర సరిహద్దుల్లో సిమెంట్ లారీ బోల్తా



**కోదాడ ఫిబ్రవరి 6నవభూమి** రాష్ట్ర సరిహద్దు రామాపురం క్రాస్ రోడ్డు సమీపంలో పాలేరు వాగు బ్రిడ్జి జాతీయ రహదారిపై సిమెంట్ లారీ బోల్తా పడిన సంఘటన గురువారం చోటు చసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిమెంట్ లారీ కోదాడ నుంచి విజయవాడ వైపుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. సిమెంట్ బస్తాలు చెల్లాచెదురుగా పడటంతో కాసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన హుటాహుటిన ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## జన్మదిన వేడుకలకు మొక్కల బహుకరణ



**కోదాడ ఫిబ్రవరి 6 నవభూమి** పట్టణంలోని తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు జన్మదిన వేడుకలకు మొక్కలు బహూకరణ ఇస్తూ నూతన వరవడిని సృష్టిస్తున్నారు. గురువారం తేజ పాఠశాలలో నాగ కార్తికేయ ఐదవ తరగతి విద్యార్థి జన్మదినం సందర్భంగా మామిడి మొక్కను బహుకరించారు. పాఠశాలలో చదువుకొనే విద్యార్థుల పుట్టినరోజు వేడుకల్లో కేకులు, స్వీట్స్, చాక్లెట్స్ బదులుగా పాఠశాలకు మొక్కలను అందించి ఆ మొక్కలపై ఆ విద్యార్థి పేరు రాసి సంవత్సరముతో సహా ఏర్పాటు చేస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఇది చాలా ఉపాయుక్తంగా ఉన్నదని ప్రిన్సిపల్ ఎం అప్పారావు తెలిపారు. పాఠశాలలో బర్త్డే పార్టీలు నిషేధించి, పాఠశాలలో మొక్కను నాటి,అదే రోజు వారికి తోచిన విధంగా అనాధ శరణాలయాలకు వెళ్లి పండ్లు ,ఆహార పదార్థాలు పంచి పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన చనగాని రాంబాబు గౌడ్

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఫిబ్రవరి 6 నవభూమి** మండల కేంద్రంలో ఆర్.బి రెస్టారెంట్ ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చనగాని రాంబాబు గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని రెస్టారెంట్ యాజమాన్యానికి సూచించారు. రెస్టారెంట్ యజమాని దండం రవి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు, లింగేశ్వరరావు, గోపి, రవి, అజయ్, జానీ, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణ



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 6(నవభూమి)** మండల పరిధిలోని చిదేళ్ల గ్రామములో ఈ నెల 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరుగు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణను దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ అధ్యక్షతన జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగినది ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున మధ్యాహ్నం ఒంటిగంటకు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపుతో 17వ తారీఖున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడుతుందని వారు తెలిపినారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్ పై నిర్వహించబడుతున్నాయని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పోరెడ్డి సీతారాం రెడ్డి, తంగిళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలమంచయ్య, బిజీగా గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్ ,చేరాల బ్రహ్మచారి, కొండమీది గోపి, పందుల నాగరాజు , బొల్లం శ్రీను దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేశ గాని శ్రీనివాస్, దేవాలయ పూజారి గోపయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## చలో జంతర్ మంతర్ పోస్టర్లను ఆవిష్కరించిన డిసిసీ చీఫ్ శంకర్ నాయక్




**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు ఫిబ్రవరి 15 న జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని చలో జంతర్ మంతర్ న్యూఢిల్లీ వాల్ పోస్టర్లను నల్లగొండ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ గురువారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి. రవీందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దీరావత్ కోట్యానాయక్ , హౌసింగ్ బోర్డ్ ప్రజా సేవకుడు కేతావత్ జవహర్ నాయక్ , జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత కృష్ణ నాయక్, గిరిజన నాయకులు శీనునాయక్, డి జె. వినోద్ నాయక్, సైదానాయక్, భాషనాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు

## పెద్దగట్టు జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సూర్యాపేట, నవభూమి :** శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతరకు ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. బుధవారం దురాజ్‌పల్లిలోని లింగమంతులస్వామి ఆలయాన్ని సందర్శించారు. జాతర ఏర్పాట్లపై అధికారులతో అక్కడే సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసబందోబస్తు పకడ్బందీగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకసిబ్బందిని కేటాయించాలన్నారు. వీఐపీల కోసం ప్రొటోకాల్ అధికారిని నియమించాలన్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, దేవాలయ చైర్మన పోలెబోయిన నర్సయ్యయాదవ్, ఆర్డీవో వేణుమాధవ్‌రావు, సీపీవో ఎల్ కిషన, డీఎస్పీ రవికుమార్, డీఎంహెచవో కోటాచలం, డీపీవో నారాయణరెడ్డి, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈవో కుశలయ్య, కలెక్టరేట్ ఏవో సుదర్శనరెడ్డి పాల్గొన్నారు.

## పోలీసులు హుషారుగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలి

### సబ్ కలెక్టర్ అమిత్







**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** పోలీసులు ఎల్లప్పుడూ హుషారుగా ఉండేందుకు గాను క్రీడా పోటీలు నిర్వహించడం సరైందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నల్లగొండ జిల్లా పోలీసు శాఖ మిషన్ పరివర్తన్ లో భాగంగా మిర్యాలగూడ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పోలీసు ఇతర శాఖల్లో ఉద్యోగులకు క్రీడలు నిర్వహించడం వల్ల చురుకుదనం పెరుగుతుందన్నారు. మిర్యాలగూడ ఒన్, టూ.టౌన్, రూరల్ పోలీసు స్టేషన్లఅధికారులు, సిబ్బంది కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలైన జట్లకు ప్రథమ బహుమతిగా రూ,5,000లు, ద్వితీయ బహుమతి రూ. 2,500లు, తృతీయ బహుమతి రూ.1,500లు అంద చేస్తున్నట్లు డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, ఎస్ఐలు పి.లోకేశ్, సైదిరెడ్డి, హరీష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, పిఇటీలు కె.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో సరిపోను యూరియా నిల్వలు

### ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మిన చట్టరీత్య చర్యలు

### ఎడిఎ దేవ్ సింగ్





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** మిర్యాలగూడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మిర్యాలగూడ ఎన్డిసిఎంఎస్ పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్ గురువారం సందర్శించి పరిశీలించారు. అప్పుడు వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ప్రస్తుత రబీ సీజన్ కు గాను సహకార కేంద్రాల ద్వారా యూరియా సరఫరా టన్నులలో 4173 మెట్రిక్ టన్నులు కాగా ప్రైవేటు దుకాణాదారుల ద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. అవసరం మేరకు యూరియాను ప్రాథమిక సహకార సంఘాలు, ఎన్డిసిఎంఎస్ లలో తగినంత యూరియాను అందుబాటులో ఉంచామన్నారు ఎమ్మార్పీకి మించి యూరియాను అమ్మినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డీలర్లు అధిక రెట్లకు అమ్మినట్లయితే ఫిర్యాదు చేయాలని కోరారు రైతులు యూరియా అధికంగా వాడినట్లయితే పంట తెగుళ్ళకు గురవుతుందని అగ్గి తెగులు కాండం తొలుచు పురుగు బారిన పడి పంట నష్టం జరుగుతుందని కోరారు - వాతావరణంలో మంచు అధికంగా ఉండడం వలన పంట పొలాలు పెరుగుదల కొంచెం తక్కువగా ఉందని అలాంటి పంట పొలాలలో మల్టీ న్యూట్రియన్స్ స్ప్రే చేసుకోవాలని రైతులను సూచించారు. అధిక యూరియా వాడడం వల్ల రోగాల బారిన పడి దిగుబడి తగ్గే అవకాశం ఉందని సూచించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి దిరావత్ సైదానాయక్, ఏఈఓలు రైతులు ఉన్నారు

## పెంచిన వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల ధర్నా



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** పెరిగిన వేతనం బకాయలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కార్మికులు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021 లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, టవల్స్, కొబ్బరి నూనె,చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, సీహెచ్ వెంకన్న, కార్మికులు మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి, సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ, కనకయ్య పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

### ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 6:-** ఫిబ్రవరి 17, 18న నల్గొండలో జరిగే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కె.శంకర్ అన్నారు. గురువారం మహాసభల కరపత్రాలను మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అనేకమైన విద్య రంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం 4 నెలలవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికార యంత్రాంగం విద్యరంగ సమస్యలను పరీస్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. విద్యార్థులకు గత 3 సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహాసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధమవుతమన్నారు. మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, ప్రసన్న,వీరన్న,సంపత్,మణి,అనిల్, అఖిల్, బన్నీ పాల్గొన్నారు



## గోదారమ్మ కోసం ఎదురుచూపు

**మోత్కూరు, నవభూమి :** బిక్కేరు వాగులోకి గంధమల్ల రిజర్వాయరు నుంచి ఇటీవల వదిలిన గోదావరి జలాలు వాగు దిగువన (చివరన) ఉన్న మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చేరకముందే నిలిపివేశారు. ఆలేరు నియోజకవర్గం అంబాల శివారు వరకు రాగానే నిలిపివేడంతో ఇదేమి రాజకీయమని మోత్కూరు, అడ్డగూడూరు మండలాల రైతులు ప్రశ్నిస్తున్నారు. బిక్కేరు వాగులోకి నీరు రాకపోవడంతో యాసంగి సాగు చేసిన వరి చేలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.బిక్కేరు నీరే ఆధారం ఆలేరు, గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో సాగు నీటి ప్రాజెక్టులు లేవు. ఈ నాలుగు మండలాల గుండా వెళుతున్న బిక్కేరు వాగులో వందలాది మంది రైతులు చేతి బోర్లు (ఫిల్టర్ పాయింట్లు) వేసుకుని పంపుసెట్లు బిగించుకుని వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. పక్కపక్కనే మూడు, నాలుగు బోర్లు వేసుకున్నా వాగు నీరందిస్తోంది. బిక్కేరు వాగు వెంట భూములు ఉన్న రైతులకు బిక్కేరులోని నీరే ఆధారం. గత ఖరీఫ్ సీజనలోనూ వరి నాట్లు వేసిన తర్వాత చేలు పొట్టదశలో బిక్కేరు వాగులో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, మందుల సామేలు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి గత అక్టోబరులో గంధమల్ల రిజర్వాయర్ నుంచి బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు విడుదల చేయించారు. అప్పుడు అడ్డగూడూరు వరకు గోదావరి జాలలు వెళ్లాయి. దాంతో ఈ నాలుగు మండలాల్లో పంటలు ఎండిపోకుండా చేతికి వచ్చాయి.ఆలేరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, అడ్డగూడూరు మండలాల చెరువులు, కుంటలు నిండక బావులు, బోర్లలో భూగర్భ జలాలు తగ్గాయి. దీంతో ఈ యాసంగి (రబీ) సీజనలో బావులు, బోర్ల కింద రైతులు చాలా తక్కువగా సాగు చేశారు. గతంలో ఐదారు ఎకరాలు వరి నాటు వేసే రైతు ఈ సారి ఒకట్రెండు ఎకరాలే నాటు వేశాడు.